25

# అభాగ్యజీవి

25/1948 P.No 248 S/No 5

OFFICE OF THE REGISTRAR OF BOOKS
4 OCT 1948
MADRAS

1717
17834

బాలకవి
నూతక్కి అబ్రహాము

1717 ~~1549~~ 17834

# పరిచయం

ఈ కవి యువకుడు, స్కూల్ ఫైనల్ విద్యార్థి. తాను పుట్టి పెరిగిన సంఘంలో వున్న జుగుప్సాకర వాతావరణాన్ని హేతువాదరహిత ఆచారములను చూచి సంక్షోభపడి, బరువుగుండెతో తన ఆవేదనను యీ రూపంలో నిట్టూర్చాడు.

ఒకప్రొద్దు యీ కవి, నన్నెరిగిన యింకొక మిత్రునితో వచ్చి యీ పద్యములు వినిపించి తాను ప్రచురింపదలచితినని, నాల్గు ముక్కలు వుపోద్ఘాతము వ్రాయమని కోరగా, వాని నుత్సాహపరుప నిచ్చగించితిని.

కవి అభాగ్యజీవులమధ్య నివసించువాడు. సాంప్రదాయబద్ధంగా కల, కలలో అవేదన, ఆ ఆవేదన కావ్యరూపిమెత్తటం యేర్పాటుచేశాడు. అదే 'అభాగ్యజివి' యొక్క జన్మకధనం. ఘోష, కష్టజీవి, బలిపశువు, బైరాగి ఖండకావ్యాలు. కాని వీటన్నిటిలో వస్తుగుణసామ్య మున్నది. 'అభాగ్యజీవి' తన పరిస్థితుల బాగుకై "ఘోష" పెడతాడు. తాను "కష్టజీవి" గనుక తనను "బలిపశువు"గా ధనమదాంధులు, కులమదాంధులు వాడుకొని, 'బైరాగి'గా చేసివేస్తున్నారని కవి పతితవర్గస్తులకు వైతాళికుడుగా ప్రబోధం చేస్తున్నాడు.

హిందూసంఘ వ్యవస్థ చాతుర్వణ్య విభాగితం. చాతుర్వర్ణ్యంలో సంకరతవల్ల [illegible]ములు యేర్పడిరి. యీ పంచవర్ణములు గుణ, కర్మములచే కలిగినవని శాస్త్రములు. యీ వర్ణములకు కమానుగతముగ యేర్పడిన మార్పులతో, నేటికి వర్ణవ్యవస్థ కులతత్వములలోనికి దిగినది. మతమనగా యించుమించు కులతత్వములుగా చలామణి కాజొచ్చినది. యీ లతత్వములలో న్యూనతాభేదము లేర్పడినవి. దానిఫలితమే యీ అస్పృశ్యత. అస్పృశ్యత నివారణ కావలంటే, సవర్ణులను వారు పోవ మానిన దేవళములలో అస్పృశ్యుల ప్రవేశములతో జరుగదు. హిందూ

సంఘ వ్యవస్థ సమూలముగా మారనిదే, యీ పై మెరుగులవల్ల, యీ సమస్య పరిష్కారం కాదు; యీ భేదములు పోవు.

మన బాలకవి యీ కులభేదములనుగూర్చి వ్యధతో చర్చించి 'జాతికి రూపము' లేదని నిర్ణయించాడు, అభాగ్యజీవిలో 26, 30, 31, 23, 33, 34 పద్యములలో వాదించి, 40వ పద్యములో నిర్ణయించి, 46 పద్యములో వుపదేశించి, 48 పద్యములో ప్రతిజ్ఞ చేశాడు.

యిది ప్రాయికంగా ప్రచారకవిత్వం, కాని కావ్యలక్షణం అంతర్వాహినిగా ప్రవహించుతూ వుంది. అభాగ్యజీవిలో 22 వ పద్యం, ఘోషలో 4, 5, పద్యాలు, కష్టజీవిలో 4వ పద్యం, వైరాగిలో చివరి పద్యం, కవితాగుణానికి నిదర్శనాలు. వృత్తంలో కుదిరిన సుఖం కవికి యితర ఛందంలో కుదరలేదు.

సాంఘిక దౌష్ట్యాన్ని యెదుర్కొటానికి కవి యింకా శాస్త్రీయమైన దృష్టిని అలవరచుకోవాలి. యీ పద్యాలలో తప్పులు లేవని కవి వాదన కాదు; విషయము ప్రధానమని కవి ప్రార్థన. ఛందోనియమాల్లో కనబడే మార్పు బుద్ధిపూర్వకం.

కవి సాహసుడు; యింకా నిరంకుశుడు కాలేదు. కవియొక్క యీ ప్రథమ ప్రయత్నాన్ని కవిజనలోక ఆమోదంకోసం వెలువరిస్తూ, భవితవ్యంలో యీ కవి వుత్తమ కావ్యరచన చేయగలుగుతాడని ఆసిస్తున్నాను.

తెనాలి,
18-2-48

ఆవుల గోపాలకృష్ణమూర్తి

# నివేదన

OFFICE OF THE REGISTRAR OF BOOKS
MADRAS

తరతరములనుండి ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక విషయములందు వెనుకబడి, బద్ధాంజలులై నిరతము కొరత లేని అరవచాకిరి చేయుచూ, భారత దేశము వారికిచ్చు కష్టములను 'వరములతో' సంతృప్తిచెందుచున్న మాల, మాదిగలను మేల్కొల్పుటకై యీ చిన్ని పొత్తమును, జారిపోయిన హృదయముతో; రగులుచున్న మనోవ్యధతో; పొంగిపొరలుచున్న దుఃఖపు టేరులతో; ఆవేశపూరితుడనై వ్రాసితిని.

తమకంటే నిష్టాగరిష్టులుగా చెప్పబడు అగ్రవర్ణీయులు తమ సనాతన ధర్మాలకు స్వస్తిచెప్పుచుండగా, మా రెండు జాతులు భీకరాకృతితో కోరలుపెంచుకొన్న కులదేవతను పూజించుకొనుచూ, దాని మాయామంత్రములకు లొంగి వీరిరువురిలో నొకరన్నచో నొకరికి పొసగక, కలసి మెలసి మెలగక, విలువలేని గుండుసున్నలవంటివారై, ద్వేష భావాలతో యొకరికంటే ఒకరెక్కువని మూఢవిశ్వాసంతో తమ భావిజీవిత భాగ్యోదయాలను కాలదన్నుచున్నారు. యీ దీన స్థితిని బాపుటకై— విద్యార్థినైన నాకు గలిగిన ఆవేదనను పద్యరూపమున వ్రాసితిని. విజ్ఞులు గుణములను గ్రహించి, దోషములను మన్నింతురని భావింతును.

కొలకలూరు
20—2—48

గ్రంథకర్త,
నూతక్కి అబ్రహాము

బాలుఁడనంచు నన్ను మునివాకిట విల్వకఁజేఁజేతి న
న్నాలనఁ జేసినట్టి ఘనుఁ డావుల వంశజు మేలుదల్చి న
న్నేలిడి కావ్యసుందరి మహీతలమందున పూజసేసియున్
బేలలమాల మాదిగలఁ బేర్మినిఁ బ్రోచెడి వారిగొల్చెదన్.

# అభాగ్యజీవి

సీ॥ అవి యాదిమాంధ్రుల యధమజీవుల నెడి
వారల గోరీల బారులకట!
అగ్రజాతులకుట్ర లందుఁబడినయట్టి
దీనుల నామముల్ దెలియునందు!
ప్రొద్దెల్లకష్టించి పొట్టకూటికి తేని
బానిస దేహముల్ పాతుచోటు!
అన్నమో దేవుఁడా! యంచు నల్లాడిన
శూన్యుల గోరీలఁ జూడనౌను!

తే॥ గీ॥ అట్టిగోరీలలోఁ బేద యబలయొకతె
యేలకో యావనిత మది నేడ్చుచుండెఁ
గలరు పసిబాలు రిర్వురా కాంతతోడ
మఱియు తనముందుఁ బన్నుండె మనుజుఁడెవఁడొ. 1

తే॥ గీ॥ ఇట్టిచిత్రాలు నాకలఁ బుట్టుకతన
తెలియమదిలోన సంతస ములికిపడఁగఁ
జేరి యాకాంత నిర్వ్యథిఁ గారవమునఁ
ప్రశ్నఁజేసితిఁ దనలోని బాధనరయ. 2

ఉ॥ "ఎవ్వరిదానవమ్మ మది నేల విచారముఁ జెందుచుంటివో?
నవ్వెడు నీదుపాపలకు నచ్చదు నీదగు వేదనం బిలఁ
గవ్వకుఁగాని దుఃఖమునుఁ గాంచిన నాకును చోద్యమయ్యెనో
జవ్వని లేర నీకు నిలపాయముఁ జేయ పరోపకారులే?"

తే॥ గీ॥ అనినవిని తన తలనెత్తి యావులించి
తనదు దుఃఖానలంబెల్లఁ దగులఁ బడఁగ
జారిపోయిన ముంగురుల్ సరిగఁ జేసి
పలికె నీరీతి నామేను పులకరింప 4

తే॥ గీ॥ "వెనుకముందును లేకనే వెతలఁ జెందు
పసులు వెలిబెట్టు నొక పేదవాని సతిని
యేరి మముఁ గాఁచు కారుణ్య లీతలాన ?
పతినిఁబాసిన నిర్భాగ్యపత్నినన్న!" 5

ఉ॥ పాలను వీడనట్టి పసిపాపల గోడును జూచినంతనే
శూలపుపోటు రీతిగద ! చూచెడు నీకును భీతిగూర్పఁగన్
మాల కులానఁబుట్టితిమి మాకిట లేదుగ తావు సోదరా !
కాలము తీరిపోయి పతికాటికిఁ గాళ్ళను బారఁజాపఁగా ! 6

తే॥ గీ॥ అనిన నాలోన బహుయూహాలంకురింప
నడుగఁ బూనితి నా బేల గోడవలిట్లు
"ఏలమిమ్ముల వెలిలోన గూలఁద్రోసి
కాలవహ్నిలో మిము వైచి కాల్పనిందుఁ
గారణంబును తెలుపుమా! భారమనక
వినఁగ నాశజెందుచు నుంటి వింతలన్ని"! 7

తే॥ గీ॥ "ప్రేమయనునది గ్రుడ్డిదై సాముఁజేయు
నుగద! నవయావ్వనుల మీఁద జగతిలోన
యట్టి ప్రేమలే మము వెలిఁ బెట్టనిచ్చి
చూచుచున్నవి తమపని స్రుక్కిపోవ. 8



తే॥ గీ॥ జవ్వనంబునఁ బ్రేమఁపు సఖులమవఁగఁ
బ్రేమత్రాళ్ళను త్రెంచకే పెండ్లియాడి
తిమి, మహాసంఘనిష్ఠలన్ ధిక్కరింప
నేరమంచును వెలివేసి నెట్టిరన్న 9

ఉ॥ పెద్దలమంచు సంఘమునఁ బేదలయుండలి చిన్నతప్పులన్
దిద్దగఁబూను కొందరిల ధీరులవోలెసభన్ సహోదరా!
పెద్దలమాటమీఁదఁ దనప్రేమకు నొల్లనివానిఁ జేయనా
కొద్దని కాపురం బెగురగొట్టక మానునె నీల్గి చచ్చినన్. 10

తే॥ గీ॥ మనమునం దిచ్చవచ్చిన మనుజునిలను
మగనిగఁ బరిణయంబాడి మనసునందు
హాయిడోలికలూఁగిన హానియంచుఁ
దప్పులెన్నును సంఘంబు ధాత్రిలోన! 11

తే॥ గీ॥ సంఘమనుదాని కిలలోన సాకులొడ్డి
జీవయాత్రలఁ జేసెడి ధీరవరుల
భంగమును చేయసమకట్టు నంగనాఁచి
సంఘమది నీదు బుద్ధికే సాక్షియగును! 12

ఉ॥ ఎందరిభార్య లీక్షితిని నేడ్చుట లేదు, సహోదరా కనన్!
తొందరమానిచూడుమటు త్రొక్కిసలాడుచునున్న దాదిశన్
కందినమోముతోడ నదికాదను పూరుషుఁజేసి కొన్నచోఁ
బొందుచునుండెఁ గష్టములఁ బ్రోచెడువారలు లేక నాసతిన్

తే॥ గీ॥ అనిన నాలోని వేదన మాఁగలేక
"సహహా! సోదరీ! కష్టాల ననుభవింపఁ

జేసె నిన్నిల విధవగాఁ జెఱుపనేమొ!
పరమదేవుఁడు నీపైనఁ గరుణఁదప్పి." 14

ఉ॥ పాపము పిల్లలిర్వురట బాధలఁ బెట్టుచునుండగామదిన్
గోపము బూనకీవు తమ కోర్కెలఁ దీర్చుచునుండసోదరీ!
దాపున నున్న నామదికిఁ దల్లడమేర్పడె నీదు యోర్పుచే,
నీ పతి చావకున్న నిల నీకెటులబ్బును కష్టకాలముల్. 15

ఉ॥ లోకము పాడుగాను! బహు లోభితనాలకుఁ బాలుపడ్డయా
నాకవిభుండు పూనడహా! నాశముఁజేయఁగ దానిలోభులన్
శోకమునందు ముంచి నినుఁ జూచుచునున్నది భీకరాకృతిన్
గాకులవంటివారు కద! కాంచగలోకులు సోదరీభువిన్. 16

సీ॥ అమ్మరో! పాలీయుమని యాదరంబునఁ
బాదిగిటఁ దలఁదూర్చి యొదుగు కతన
రమ్మపోవుదమంచు గాని తల్లినిఁబట్టి
లాగులాడుచు నేడ్చుభోగినరయ
దుఃఖంపు టురులన్ దుమికిఁయాడఁగఁ జేతు
లాడక నేడ్చు నీ గోడువినఁగ
భర్తచావునుఁ జూచిభరియింప గా లేక
చెదరిపోయెడి నీదుచేష్టలరయ

గీ॥ ఇట్టి కష్టాలు నిన్నిల ముట్టడింపఁ
జూచుచున్నట్టి నామది స్రుక్కిపోయెఁ
గడకు భగవానుఁడిలగాచుఁగరుణతోడ, 17
కాన ధైర్యంబు విడనాడ్త పూనరాదే!



తే॥ గీ॥ విధి యలంఘ్యము సోదరీ! వినుము మదిని
శూరవరులైన దీనితోఁ బోరలేరు,
మానవాళికిఁ గాకనే బ్రహ్మకు కైన
వచ్చునా కష్టములు చూడఁబిచ్చిదాన. 18

సీ॥ ధనధాన్యములఁగూడి, దైవపూజలమాని
చెలరేగుధనికుల బలగమదిగో!
కల్లుసారాద్రావి, యిల్లాలిఁ జెరఁబెట్టు
మూర్ఖుల గోలల మోతలవిగో!
వ్యభిచారమనెడి వ్యసనంబులోఁబడి
డబ్బెల్లఁ బోగొట్టు డంబమదిగో!
యొరులు బ్రతుకుటన్న నోర్వఁగాలేనట్టి
చుప్పనాతుల వాలుచూపులవిగో!

గీ॥ చూడుమా! యిన్నిరకముల పాడుజనుల
గూడి యాడుచున్నది బలే కులుకుతోడ
దైవచింతల నిసుమంతఁ దలపకుండఁ
బెరుగుచున్నది భువనంబు బెదురులేక. 19

తే॥ గీ॥ ఎవరు కష్టాలగెల్తురో! భువినివారు
సౌఖ్యడోలికలం గడు సంతసమున
నూగులాడుదురు గద! వా రుర్విలోనఁ
గాన మదిలోన దుఃఖముల్ మానుమమ్మ. 20

చం॥ తనువులుశాశ్వతంబులనిధాత్రిదలంచెదరుమానవాధముల్
ఘనుని ఫకీరునిందు నొకగాటనుగట్టెదు మాటలెంచరే

మునుపొకనాఁడు దీనుఁడయి మూలలఁగాయెడె! సత్యభూపుఁడే
కనుమిఁక కాష్ట మర్మమును కాలుఁడు దీనికి నేలికాధరణ. 21

తే॥ గీ॥ మృత్యుదేవత కాలుని ప్రీతిభార్య
జనులఁ బీడించి యిచటికి సాఁగనంపు
రోగముల దండు వీరికి రూక్షసుతులు
వెనుకముందుగ మనలను వేతురిచట. 22

సీ॥ మేనువీడని నాఁడు మేడల మిద్దెల
గట్టింపఁ గోర్కెలఁ గాంచుతనువు
మూఁడు దినాలకై ముచ్చటఁ జెందుచు
ధనధాన్యములనెల్లఁ దాఁచు తనువు
నాది నీదంచును వాదులాడఁగ నిలఁ
గాదన్నఁ గోపంబుఁ గాంచు తనువు
జానెడు పొట్టకై జనముల బురిడీల
జేయు నీ భువిలోన మాయతనువు

తే॥ గీ॥ క్షణ భంగురంబౌ దీనిగాంచి నీవు
మురియు చుంటివి మదిలోన మూర్ఖరీతి
వినుము నామాట లోయమ్మ: తనువు శాశ్వ
తమని కుదురుగా నీవిలఁ దలుపఁ బోకు. 23

తే॥ గీ॥ తనువుఁ బాసిన వానికై ధాత్రినీవు
దిగులు పడినను లాభంబు తేగలేవు
పొందఁ బోయెడి కష్టాల నందకుండ
ముందు బ్రతుకునుఁ జూడుమా! ముదితమదిని 24



తే॥ గీ॥ అంతనీరీతి నడిగెనన్, వింతగాను
గూఢమగు రహస్యంబుల గురునివోలెఁ
దెలుఁపుచుంటివి నీదేమి కులమొ వినఁగ
నాశఁజెందెఁడు హృదయంబు నార్పుమనిన 25

తే॥ గీ॥ ఏమి తెల్పెద నాదగు హీనకులము
నెటులనివ్విధిఁ జేసిరో యేమొగాని
కఠినమునుదాల్చి కులములఁ గల్పితంబు
జేయరే కుటిలపరులు మాయగాను. 26

సీ॥ పుడమిపుట్టిన నాఁడె మడత పేచీలలోఁ
బడిపోయి నుడివడ్డ భక్తకులము
పసితనంబున నుండి బానిసత్వమునకు
నలవాటుఁబడినట్టి యధమకులము
ధనధాన్యములులేక దారిద్ర్య దేవత
నిలవేల్పుగను గొల్చు నెగ్గుకులము
మానవ జాతిలో మరినీచముగఁ జూడఁ
బడియెడి యాదిజాంబవుని కులము

గీ॥ కనికరించెడుదాతలు కంట పడక
దీనతనుజెంది నలుదెసల్ దేవురించి
చూచి కనులబాష్పముల నించు నతి బేల
దిక్కులేనట్టి నాదిమాదిగ కులంబు. 27

తే॥ గీ॥ కలిగె సందియమొక్కటి ఘనుఁడమదిని
నడుగబూనెదఁ గులముల గొడవకొంత.

కులము లీభువి లేవని తెలుపుచుండ
బుధులు కన భవదీయ సుబోధలరసి
తన్మయముఁ జెందునాగుండె. తల్లడిల్లెఁ
గులములనుమాట నీ నోటఁబలుకుకతన. 28

శ్రుతి:–'జాతించ, నచర్మణో నరక్తస్య న మాంసస్య న చాస్థినః
నజాతిరాత్మ నోజాతిర్వ్యవ హారపరికల్పితా'॥ 29

తే॥ గీ॥ రుధిరమాంసాలకుఁ, ఘనహృదయమునకుఁ
దుదకుఁ నెముకకుఁ ద్వక్కుకే పదిలముగను
లేవు కులములు చూడగా లేవటంచు
సకల శాస్త్రపురాణముల్ చక్కగాను
పలుకుచున్నవి యొకరీతి భావములతో
మఱియుఁ దెల్పెదఁ గులముల మాయలకట!

తే॥ గీ॥ మానవులలోని కులములు మాయవమ్మ
ధరను వృత్తికై మానవుల్ దాల్చినట్టి
కులములివిగాని దేవుని వలనగాదు
కపట ప్రియులమ్మ యీనికి కారణమ్ము. 31

తే॥ గీ॥ ఆడ, మగ, జాతులేదప్ప నరయభువిని
వేరుకులములు లేవుగా వెతకిచూడఁ
గులమును నొసట వ్రాసిన కలముబట్టి
నమ్మగావచ్చునా జాతి నమ్మభువిని. 32



సీ॥ శాస్త్రపురాణముల్ జదివిచెప్పెడి వారి
భూసురోత్తములంద్రు భువినిఁగనఁగ
దేశము నేలుచు దేశరక్షణ జేయు
వీరులఁ క్షత్రియవారలంద్రు
వాణిజ్యవృత్తిచే వర్తించువారిని
వైశ్యులందురుగదా! వక్రధరులు
సేవకావృత్తిచే జీవించువారిని
శూద్రులంద్రు భువిని జూడగానుఁ

గీ॥ గలిగెనివియన్ని మానవ కల్పితమున
భరతదేశాన మొలచిన పాడుమొక్క
వృద్ధిజెందె మహావర్ణవృక్షమనఁగ
దీనిగూల్పంగ నే వాయుదేవుఁ దలతు. 32

కం॥ పలుపేళ్లను దాల్చిన నీ
కులములఁగన్న భరత భువికుములుచు మదిలోఁ
దలఁచుచు నున్నయది మహా
బలకర కులమను పిశాచిఁ బారగఁ ద్రోలన్. 33

తే॥ గీ బ్రహ్మమోమునఁ బుట్టెను బాఁపనయ్య
భుజములందున క్షత్రియుల్ బుట్టగాను
బుట్టెవైశ్యుఁడు తొడలలో నుట్టిపడుచుఁ
బాదచయమందు శూద్రుఁడా బీదపుట్టె
నంచుఁ దెలిపెడి వారలనరయ భువిని
తిరిగి కనరేమి వెనుకటి తీరుగాను? 34

సీ॥ మాది బ్రాహ్మణజాతి మమ్ముంటరాదంచు
దూరంబుగాఁబోవు ద్రోహియొకఁడు
పంచమునంటగాఁ బైపడి వచ్చిన
యంటుకై స్నానంబులాడు నొకఁడు
కులములన్ దేవుఁడే కలిగించి నాఁడంచుఁ
ఢెగసీల్గి సభలందుఁ దెలుఁపునొకఁడు
ఆ॥ వె॥ సతత మీకులముల సంగతే తెలియక
తనదు తాతజుట్టుఁ దాల్చునొకఁడు
తెలిసి తెలియక పలు తెగలఁ జేసికొనిరి
కనుక నివి కులములు కావు నిజము. 35

గీ॥ సరియె చెప్పితి గొడవలఁ జాలసేపు
కలవు మనలోని గుట్టులు ఘనతమీరఁ
దెల్పువాఁడను వినవమ్మ దీనవదన!
కూలిపోయిన కులములఁగూర్చి కొంత. 36

గీ॥ మాలలన్నచో గిట్టదు మాకునెప్డు
మాదిగయనిన గిట్టదు మాలకెపుడుఁ
గూడుఁగుడువ రొక్కింటిలోఁ గూరుచుండి
వేరువేరు బావులరయ వీరికుండు. 37

చం। సతతము హీనులై బ్రతికి చచ్చెడి వేళలనైన వీరల
స్థితులను దెల్పుమన్న ఘనసీమల మాదు కులంబె మిన్నగా
నతిశయరూపమున్ గని యెనంచును వెఱ్ఱిమొగాలయూహలన్
సుతులకు నేర్పుచున్ మదినిసొంపుగఁబల్కరె మాలమాదిగల్



ఉ॥ మాదిగ మాలలందుగల మచ్చరముల్ నశియింపకుండెనే
సోదరభావమున్ దెలుప జూచెడువానికి లోటులొడ్డియున్
గాదన సంఘదూరుఁడని కైకలజేసియు నాతనిన్ బలే
వేదనమందు ముంచి వెలి వేయరె! మూర్ఖులు ప్రేమ
శూన్యులై. 39

చం॥ ప్రవిమల తేజ మొప్పమన పంచమజాతుల నొక్కరీతిగా
భువనమునందు సఖ్యతను బూన్పఁగ బద్యములల్లె జాషువా
కవివరుఁడీతలాన మొనగాడనిపించు కొనంగ, సోదరీ!
చివరకు నేను తెల్పునది సిద్ధము జాతికి లేవురూపముల్. 40

చం॥ తెలియుము మాలమాదిగలతీక్షణమా కులభేదభావముల్
దలచిన గుండెలోదిగులుదాల్పక యుందురె మూర్ఖులైన నీ
కులముల యీర్ష్యభావములగూల్చియుసఖ్యతఁజేయనీమహా
తలమున నెవ్వడుండె ఘనతన్ మదిగొల్చెద ప్రేమరూపునిన్.

ఉ॥ మానవసేవయే భువిని మాధవ సేవయనంగఁ గోవిదుల్
మానుగఁ దెల్పుచుంద్రు! మానసమొప్పగఁ,గాన నిందునీ
సూనులు పెద్దలై భువిని సొంపగు విద్దెలనేర్చు వేళలన్
దీనుల మాలమాదిగల దీనతఁ దెల్పుము వారితో వినన్.

ఉ॥ చేతురువార లిప్పనినిఁ జెప్పెదవేని యుదారబుద్ధితోఁ
రోతగు మాలమాదిగల రోషములన్నిటఁ బారద్రోలుచున్
నీతులు నేర్పరే కులము నీచమటంచును మానవాళికిన్
భూతలమందు నీదుఘనపుత్రులు చేయుచు చేతురమ్మరో! 43

మ॥ అదిగో చూడుము లోకమంతయును నవ్యాకారమున్
బొందెన
ల్లదిగో! పూర్వపు రోతబొమ్మ మనవారద్దానిఁ బూజించి నా
రదిగో ! దానిముఖంబుఁ జూడఁ దెరచాటైపోయె ఘోషించుచున్
మదినావేశముఁ బొందినారలరుగో! మాటాడుమా వారితో. 44

సీ॥ నవనాగరికతలో నాట్యమాడుచునున్న
భారతాంబనుఁ జూడఁ బరుగులిడరె
కులమత ద్వేషాల కూలద్రోసెడి మన
భరతపుత్రులఁ జూడఁ బాలుగొనరె
నీచజాతులఁ బ్రోవ నిలచి రొమ్మిచ్చెడి
భరతవీరులఁ జూడ భ్రమలఁగొనరె
మాలమాదిగలను మాటలన్ మఱచియు
నేకమైపోవఁగ వేగరారె

గీ॥ స్వేచ్ఛ జీవులై భువిలోన సిరులఁ బొంద
భేదభావంబులనుమాని ప్రీతితోడ
భారతాంబనుఁ బూజింప భక్తితోడ
కలసిజీవింప నడుములన్ గట్టరారె ! 45

సీ॥ మన రెండుజాతుల మనసు లేకమయినఁ
బుడమిలో స్వేచ్ఛలఁ బొందగలము !
మనలోని యీర్ష్యలు మాయమైపోయిన
హరిహరాదులనైన నాపగలము !



మనసోదరత్వంబె మార్పుఁ జెందకయున్న
నగ్రకులముల గర్వమణపగలము !
మనకులభేదముల్ మంటలోఁ గలిసిన
ధీరబానిస త్రాళ్ళఁ ద్రెంచఁగలము !

గీ॥ కనుకనివియన్ని మనవారికడకుఁ బోయి
తెలియఁజేయు మనలోన గలిగినట్టి
లోటుపాటుల నన్నిటిఁ జాటు లేకఁ
గలతలొద్దంచుఁ దెలుపుమా ! కంఠమెత్తి! 46

గీ॥ అనుచు నే తెల్పుపల్కుల నాలకించి
"యెన్నడెఱుఁగని బోధల నెఱిఁగితిపుడు
మరువ నీమాటలోయున్న ! మానసమున"
ననుచు నీరీతి బల్కెనాయతివ నాతో. 47

ఉ॥ కమ్మని నీహితోక్తులను కౌగిటఁ జేర్చఁగ నామనంబునే
డిమ్మహిఁవింటినే మనల హీనముగాఁ భువిఁ జూచుటేలనో
నెమ్మదితోడ మాప్రజకు నేర్పెదజాతులు లేవటంచిలన్
చుమ్మలు చెందబోకుమిఁకఁ జూడుము మార్చెదమా
జనాంగమున్. 48

ఉ॥ చెప్పట కెన్నియోగలవు చిత్రము లిక్షితిఁ జూడనోదరీ !
యిప్పటి కార్యమున్ గనియు నీతని నచ్చటఁ బాతిపెట్టగా
జెప్పెదఁ జూడుమా! దెసకు జేసెను నక్కలు కొన్ని గుంటలన్
గప్పెగమందు నాతనిని గల్గిన మంటలో తృప్తిఁ జెందుమా

గీ॥ ఎట్టకేలకు నాతనిన్ బట్టితెచ్చి
మట్టిలో మట్టిఁగలిపియు మాయతనువు
దీని సమ్మఁగా రాదంచు మానసమునఁ
బలికి నిలచినంత నె మహాబాధగొలుప. 50

ఉ॥ బోరునవారలేడ్చు తరి భూతలమంతయుఁ గంపమందెడున్
నా మారణ. భీతిచేఁ గుమిలి మ్రగ్గుచు విహ్వలకాయులై మహా
ఘోరముఘోరమంచుమది ఘోషిలుచుండెడి వేళలందు నా
తీరునుగాంచి నానిదుర దేవత పారెనునన్ను వీడియున్. 51

ఉ॥ తూరుపు తెల్లవారె మదిఁ ద్రొక్కిసలాడుచు దీనబాంధవా!
కారణమేమొ? యిట్టికలఁ గాంచను చోద్యము చోద్యమయ్యె మా
భారతదేశ మందుఁగడు బానిస జీవులు మాలమాదిగల్
వీరిని బ్రోవుమంచుమది వేడుచు సాగితి జీవయాత్రకై. 52

# ఘోష

ఉ॥ భూవలయంబునన్ గనఁగ బొక్కెడు బువ్వకు నోఁచనట్టియే
త్రోవయులేకనిక్ మదినిఁ దూలఁగనాడని మాలమాదిగల్
బాపురటంచు నేడ్చు తఱిఁ బాలనసేయవదేమి చోద్యమో
రావము లేక తాళమయి రాజిలుచున్నవి భారతాంబరో!!

గీ॥ నీవు కనిపెంచెడి సుతుల నీడలందుఁ
బెరిగి పేదలైనారమో! భరతమాత!
పొరుగు వారము కాము నీ పుత్రులందు
హక్కుగలదమ్మ యడుగంగ నిక్కువముగ. 2

సీ॥ వెట్టిబాగులఁ జేసి ♦ వెనుక మా తాతల
నూరికి దూరాననుంచినావు!
కడజాతి వారంచు ♦ కనికరంబే లేక
పడరాని యిడుములఁ గుడిపినావు!
దేవుని భజియింప ♦ దేవళంబులు లేక
తమలోనె దేవునిఁ దాల్చినారు!
పలుచీలికలఁ జేసి ♦ పరమ చండాలుర
ని పలికి వెలుపల నిలిపినావు?

గీ॥ అట్టి కార్యాలు మామది నావరింప
బాకు పోటుగదా! మాకు భారతాంబ!
కనుక నిఁకనైన మముఁ జూచి కనికరించి
యరమరలు లేక మాయందు కరుణఁజూపు! 3

ఉ॥ ఇమ్మహిమమ్ముఁ జూచి తల నెక్కియుఁ బిల్చియుఁ బిప్పి చేయు పె
ద్దమ్మనుఁ గొల్చు మాకు ధన ధాన్యము లీభువి లేవు తల్లిరో!
నమ్మితి మమ్మ నిన్ను కరుణానిలయమ్మని యుల్లమందు కా
ర్యమ్మునుఁ బూని మా వెతల రాణిని బాణముతోడ వేయుమా!

ఉ॥ పచ్చని తోరణాలు నలు ప్రక్కలఁ గట్టిన భారతాంబనుం
దెచ్చి స్వరాజ్యవీధులలో త్రిప్పుచు గొప్పగ మెప్పుఁ బొంది ఆ
లచ్చిమి పూజ సేసి తమ లాభముఁ గోరెడు పేరగాండ్రు మా
బొచ్చెలనింప రేమి తిని బొజ్జలఁ బెంచుచు దేశభక్తులై. 5

ఉ॥ మొన్నటి మాట మాని నిజమున్ గమనించుము భార
తాంబ! వా
రన్నము మాని నీకు పరమాన్నము బెట్టుచు సేవఁ జేసినిన్
కన్నుల లోనఁ బెట్టుకొని కాయుచు మోయుచుఁ బ్రీతితోడ ని
న్నన్ని విధాల సాకినది యాదిమవాసులు మాలమాదిగల్. 6

★★

## కష్టజీవి

గీ॥ మాయమగుఁగాక ధనికులమందలకట
ఎన్నియిడుముల పాల్జేసె నేమి జేతు?
పూర్వజన్మ కృతార్థమో! పుణ్యమో తె
లుపఁగ జాగేల ననుగన్న లోకమాత? 1

గీ॥ సుఖములన్నియు నీలోనఁ జూచు నేను
కూడు గుడ్డలు లేవని కుందు నాకు
గుండెదిగులయ్యె నేనుండఁగూడ దేమొ
నారవ చాకిరిఁ జేసెడి యుధమునకట! 2

ఉ॥ కూరలు లేక నేఁదినెడి కూటికి నీటినిఁ దోడు చేసి యా
ధారము లేని జీవినయి దాని నుదారముఁ దీరగుడ్చి యా
కారము లేని దేహినయి కాననగంతల కేగి చేయ నే
నారయ వెట్టిచాకిరిని అల్లధనాఢ్యక నీచజాతికే! 3

ఉ॥ పాపము రమ్మటంచు ననుఁ బాలనఁ జేసెడి దాత లేడు నా
తాపముఁ దీర్పమన్న మన దాపున కాదను వాఁడె కానినీ
శాపము తప్పదోయి సిరిసత్తికి నిక్కమమన్న మాట నే
రూపునఁ గాంచనైతి నొకరోసిన యేసునిఁ దక్కఁగానిటన్ 4

ఉ॥ ఎందునఁ బాలుపోక మది నేడ్చుచు బీదతనానికై సదా
కుందుచు నాలుబిడ్డలకుఁ గూడును, గుడ్డలు లేక హీనతం
జెందుచునుండు బీదలకు సేయరు దానము లోభులీ భువిన్
సుందర మందిరాల కడుసోయగ మొప్పఁగ నుండ్రు భోగులై!

గీ॥ అరయఁ బేదలే భువిలోన కరుణతోడ
శరణు వేడిన వారికా దరణఁజూపి
తమకుఁ గల్గిన దానిలో దాన మింత
సేయుదు రుదారబుద్ధితో చింత లేక! 6

గీ॥ క్రూరమా క్షామదేవతఁ గొలుచుచుండు
నాకు తీరిక లేక నానా విధాల
కూటికై పడు కష్టాలఁగూర్చి కొంత
కుములుచుందును మదిలోన ఘోరముగను 7

సీ॥ పరులనోళ్ళనుగొట్టి ♦ భాగ్యముల్ జేపట్టి
పెద్దవా బొజ్జలఁ బెంచుచుంద్రు
పిసినితనంబున ♦ భిక్షమే పెట్టక
కసరికొట్టెడి లోభి కర్తలుంద్రు
పండుగపూటైన ♦ ప్రస్తుండి కాసున
కాఱుముడుల వేయు నధములుంద్రు
కష్టంబుఁ జేయుచు ♦ కలవున దాసులౌ
కూలీలరక్తముల్ కుడుచుచుంద్రు

గీ॥ తలఁచుకొలదిగాగుండెలు దద్దరిల్లు
ధనమనియెడి పిశాచి యీధరణిలోన
మానవాకారమున నాకుఁగానుపించె
నేని ఒక్కవ్రేటున దానినెగురవేతు! 8

★ ★

# బలిపశువు

చం॥ ముదమున నేనుకర్షకుని ముచ్చటఁ దీరఁగ వానిభూములన్
పదనుగఁ జేసిదుర్గతినిఁ బారఁగఁజిమ్మిన నాదుకష్టముల్
కదనము సేయుచున్నవతి గారవమూనఁగ వానిగాదిలన్
సదయులు కారుమానవులుజాల్ములు కాక మహోదయార్ద్రులా!

గీ॥ దుక్కులన్నియు నాచేత దున్నబడక
యున్నపక్షాన గర్వించి యున్నయట్టి
భువనదేవత పరువెత్తుఁ భుక్తికొఱకు
నరయఁ జాలదు నాశక్తి నధమనరులు! 2

గీ॥ పసులవధియించి మోక్షపుఁ బదవిఁబడయు
భూసురులుసేయు జన్నముల్ భువనమందు
భూసురోత్తములకు యుక్తిభోజనంబ!
నీతి లేనట్టి మానవనీచజాతి. 3

ఉ॥ ఆరయనేను దేశమున కాయువు పట్టయి యుండఁగామహా
క్రూరులుపాపకర్ములనుకొంపలుకూల్చెడిమానవాధముల్
బారఁగఁజూడరేయి బహుబాధలకున్ గురిసేయుచుండఁగా
బోరున నేడ్చునన్నుమది బ్రోవర దేమిటొ ప్రేమహీనులై. 4

★ ★

# బైరాగి

గీ॥ నీవు కాంచని దేశముల్ లేవు భువిని
ఫ్రాటకోకయూరిలోఁ బ్రొద్దుఁబుచ్చి కాంచె
దవుగదాఁయెల్ల చిత్రాల తనివిఁదీర
భళిర మెచ్చఁగావచ్చు నీ భాగ్యమేమొ! 1

గీ॥ భార్యబిడ్డలు లేకునిన్ బాధసేయ
గుండె పీకుడు లేదుగా పండుకొన్న
నెచట నున్నను నీబొచ్చె కేమిలోటు
కుతినిఁ దీర్పరగ గంజాయి కొంతచాలు. 2

గీ॥ నీవు చచ్చిన యీనాఁడు నిన్నుగాంచి
యేడ్చు వారలు లేరుగా నెచట నయిన
నరులునిను జూచి యేడ్చిన నచ్చదేమొ
అరెరె బైరాగి యిది చూడ నబ్బురంబె! 3

గీ॥ కన్న సుతులను భార్యను కాలఁదన్ని
వెతల నాశించు నొక మహా వెఱ్ఱివోలె
గడ్డమునుఁ బెంచి గాంభీర్య గాన మీవు
సలుపు చుందువు సన్యాసి సంతసమున. 4

ఉ॥ జై పరమేశఁ టంచుమనసారఁగఁ బల్కియు జోగివై మహా
పాపపు లోకమున్ గనుచుఁబాటలఁ బాడుచునేగు వేళ నీ
రూపముఁ జూచునామదికి రోఁతగఁదోఁచును వ్యర్థజీవినీ
కాపురమైన సత్రమిల గాలికి కూలిననేమి సేతువో! 5

---

నలందా ప్రెస్, తెనాలి జి 98 - కాపీలు 600-2-48
ఫర్ జి. వి. కె. జి 79

వెల:
ఆరణాలు